క్లుప్తంగా

సేవకు ప్రతిరూపం వైఎస్సార్ సేవాదళ్



ప్రవీణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి(తిరుపతి రూరల్): ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి గ్రామంలోనూ వైఎస్సార్ సేవాదళ్ కమిటీలను ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రగిరి మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ప్రవీణ్‌కుమార్‌ను బుధవారం అభినందించారు.

గంధం ఊరేగింపులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల : పాకాలలో షేక్ ఫరీద్ ఔలియా దర్గా 103వ ఉరుసులో భాగంగా బుధవారం గంధం ఊరేగింపు చేపట్టారు. ఇందులో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఉరుసు నిర్వహణకు రూ.70 వేలు విరాళంగా ఇచ్చారు.

ప్రజల ఆరోగ్యమే చెవిరెడ్డి లక్ష్యం

తిరుపతి మంగళం : ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి లక్ష్యమని సప్తగిరినగర్ పంచాయతీ ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి తెలిపారు. మంగళంలోని సప్తగిరినగర్ పంచాయతీలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం గురునాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్, పంచాయతీ అధ్యక్షులు మహ్మద్‌కాసీమ్ పాల్గొన్నారు.

భవిష్యత్ కోసమే మాస్టర్ ప్లాన్ రోడ్లు



తిరుపతి కల్చరల్: భవిష్యత్ తరాల కోసమే తిరుపతి నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్టు వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆర్.అజయ్‌కుమార్ తెలిపారు. ఆయన బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. మాస్టర్ ప్లాన్ రోడ్లపై ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయంపై ధ్వజమెత్తారు. గత టీడీపీ హయాంలోనే మాస్టర్ ప్లాన్ రోడ్లకు జీవో ఇచ్చిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాలు మాని తిరుపతి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని హితవుపలికారు. వంశీ, దాసు నాయుడు, రాజ్‌కుమార్, కార్తీక్ పాల్గొన్నారు.

నిందితుడికి రిమాండ్

తిరుపతి లీగల్: చీటింగ్ కేసులో గూడురు మాలవ్యనగర్‌కు చెందిన సి.వెంకటేష్‌కు ఈనెల 16వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు హరిపురం కాలనీకి చెందిన ఎస్.దేదీప్యను ఈ ఏడాది మే 21వ తేదీన శ్రీనివాస మంగాపురంలోని టీటీడీ కల్యాణ మండపంలో వెంకటేష్ వివాహం చేసుకున్నాడు. అతనికి గతంలోనే పెళ్లి అయింది. దీనికితోడు అదనపు కట్నం కావాలని ఆమెను వెంకటేష్‌తో పాటు అతని తల్లిదండ్రులు యశోదమ్మ, శ్రీనివాసులు, తమ్ముడు బాలాజీ వేధించడంతో తిరుపతి దిశా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

శ్రీచక్రలో అరుదైన శస్త్ర చికిత్స



కీళ్ల మార్పిడి అనంతరం కామాక్షమ్మతో డాక్టర్ రాజేష్

తిరుపతి తుడా: స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని శ్రీచక్ర ఆస్పత్రిలో నావిగేషన్ పద్ధతి ద్వారా కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ రాజేష్ బుధవారం మీడియాకు తెలిపారు. రాజంపేటకు చెందిన కామాక్షమ్మ (70) కాలు వంకరతో మోకీళ్లు పూర్తిగా అరిగిపోయాయని తెలిపారు. తమ ఆసుపత్రికి వచ్చిన ఆమెకు అత్యాధునిక వైద్య విధానం నావిగేషన్ పద్ధతిలో కీళ్ల మార్పిడిని చేసి సాధారణ స్థితికి తీసుకొచ్చామన్నారు.

జగన్ చల్లంగా ఉండాలయ్యా

- వచ్చే ఎన్నికల్లో జగన్‌కే మద్దతన్న స్థానికులు
- 19వ డివిజన్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం
- మంచి జరిగితేనే ఓటు వేయాలని కోరిన ఎమ్మెల్యే భూమన



చల్లంగా ఉండాలయ్యా అంటూ ఎమ్మెల్యే భూమనను దీవిస్తున్న వృద్ధురాలు ఆదెమ్మ

తిరుపతి మంగళం : ఇంటి వద్దకే పథకాలు అందజేస్తున్న బిడ్డ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చల్లంగా ఉండాలయ్యా అని 19వ డివిజన్‌కు చెందిన వృద్ధురాలు ఆదెమ్మ తెలిపారు. గతంలో పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరాగాల్సి వచ్చేదని, ఇప్పుడు ఇంటి వద్దే ఒకటో తేదీన తెల్లవారుజామునే ఇస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి బుధవారం మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ ఆరణి సంధ్యతో కలిసి తిరుపతి 19వ డివిజన్ ఎంఆర్‌పల్లి, న్యూ బాలాజీకాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కొంతమంది వృద్ధులకు పింఛను మొత్తం అందజేశారు. గతానికి ఇప్పటికీ తేడాను వారినే అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జగనన్న మీ కుటుంబానికి మేలు చేసి ఉంటే వచ్చే ఎన్నికల్లో మద్దతు ఇచ్చి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే భూమన అభ్యర్థించారు. కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, టి.మునిరామిరెడ్డి, తిరుత్తణి శైలజ, సీకే రేవతి, దొడ్డారెడ్డి ప్రవళ్లికారెడ్డి, నారాయణ, టౌన్ బ్యాంకు డైరెక్టర్లు మబ్బు నాదమునిరెడ్డి, రేమాల బ్రహ్మానందరెడ్డి, మాకం చంద్రయ్య, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాముల రమేష్ రెడ్డి, దేవదానం, తిమ్మారెడ్డి, కోబాకు ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తాం



మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి(తిరుపతి రూరల్): పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం పాటుపడే ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తామని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం చంద్రగిరి మండలం తొండవాడ, చంద్రగిరి, ఐతేపల్లి, రంగంపేట వైఎస్సార్‌సీపీ కార్యాలయాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను వైఎస్సార్ సీపీ ఎప్పటికీ మరిచిపోదన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో 18 అనుబంధ విభాగాలు ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు.ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, మండల కన్వీనర్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పసల నాగరాజు, అగరాల దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, బోస్ చంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

రామచంద్రాపురం: వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. నెన్నూరు, ఆర్సీపురం, రాయలచెరువు, నెత్తకుప్పం ఎమ్మెల్యే కార్యాలయా ల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, బాబుయాదవ్, చిట్టిబాబు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మోహిత్‌ను ఆదరించండి



పౌష్టికాహారాన్ని అందిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి, నారాయణరెడ్డి

తిరుపతి మంగళం : తన భర్త ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నాలుగేళ్లలో చేసిన సేవలను గుర్తు పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని చెవిరెడ్డి లక్ష్మి కోరారు. ఆమె బుధవారం మంగళంలోని చెన్నాయగుంట, మిట్టగాంధీపురం, మంగళం గ్రామాల్లో గడప గడపకూ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ప్రతి గడపకూ వెళ్లి స్థానికులతో మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, తిరుమలనగర్, రణధీర్‌పురం పంచాయతీల ఇన్‌చార్జ్‌లు గుండ్రాజు శివశంకర్‌రాజు, లక్ష్మీనారాయణ, అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, రమేష్, హరి, మాజీ సర్పంచ్ బత్తల గోపి పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత పింగళి వెంకయ్య



పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్న శంకరంబాడి సాహితీ పీఠం వ్యవస్థాపకులు

తిరుపతి కల్చరల్: దేశానికి త్రివర్ణపతాకాన్ని అందించి భారతీయులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహనీయుడు పింగళి వెంకయ్య అని స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్కే.బాబు కొనియాడారు. పింగళి వెంకయ్య జయంతిని బుధవారం లక్ష్మీపురం సర్కిల్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ కోటూరి ఆంజనేయులు, ఎస్సీ సెల్ మానిటరింగ్ సభ్యుడు రాపూరి ప్రసాద్, బుజ్జి, ఆకాష్, నాగరాజు, మహ్మద్ పాల్గొన్నారు.

శంకరంబాడి సాహితీ పీఠం ఆధ్వర్యంలో

శంకరంబాడి సాహితీ పీఠం ఆధ్వర్యంలో సత్యనారాయణపురం జెడ్పీ హైస్కూల్లో బుధవారం జాతీయ పతాక రూప శిల్పి పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా జరుపుకున్నారు. విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథరెడ్డి, శంకరంబాడి సాహితీ పీఠం వ్యవస్థాప అధ్యక్షురాలు, అధికార భాషా సంఘం సభ్యురాలు డి.మస్తానమ్మ మాట్లాడుతూ పింగళి వెంకయ్య సేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడు భువనేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్ఎస్ మాడ వీధిలోని చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రంలోనూ పింగళి వెంకయ్య, మల్లాది సుబ్బమ్మ జయంతిని జరుపుకున్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు



మాట్లాడుతున్న డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి కల్చరల్: ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి తిరుపతి నగరంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష నేతలు విమర్శలకు దిగడం దుర్మార్గమని డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ ధ్వజమెత్తారు. ఆయన బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం వీఐపీలు, యాత్రికుల తాకిడితో తిరుపతిలో ట్రాఫిక్ సమస్యలు తలెతున్నాయన్నారు. ఎస్వీయూలో ఉన్న రెండు రోడ్లను విస్తరించడంతో పాటు మరో రోడ్డు నిర్మిస్తే సుదూర ప్రాంతాల నుంచి స్విమ్స్, రుయా, ప్రసూతి, బర్డ్, క్యాన్సర్ ఆస్పత్రులకు వైద్యం కోసం వచ్చే రోగులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. వీఐపీలు వచ్చిన సమయంలో ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. ప్రజలకు కలిగే సౌకర్యాన్ని గుర్తించకుండా రాజకీయ కుట్రలకు తెరలేపడం దారుణమన్నారు. ఇప్పటికైనా టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ నేతలు విమర్శలు మాని తిరుపతి అభివృద్ధికి సహకరించాలని హితవుపలికారు. లేకుంటే ప్రజల నుంచి ఛీత్కారం తప్పదన్నారు. నేతలు పసుపులేటి సురేష్, కోటూరి సుభాష్, ఉదయ వంశీ, రుద్రరాజు శ్రీదేవి, రేవతి, అనిల్ రాయల్, శైలజ, దూది శివ, సునీత పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి అందించడమే లక్ష్యం



ప్రజలతో మాట్లాడుతున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం వెంకట్రామాపురం పంచాయతీ సెవాయికాల్వ, నెద్దంవారిపల్లి, వెంట్రామాపురం, వెంకట్రామాపురం ఏఏడబ్ల్యూలో గడప గడపకూ మీ హర్షిత్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన సేవలను గుర్తు పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, మునీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పోషకాహారం

చంద్రగిరి(తిరుపతి రూరల్): ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా ఇంటి వద్దకే పోషకాహారం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుహాసిని పిలుపునిచ్చారు. ఆమె బుధవారం చంద్రగిరి మండలంలో టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణులు, బాలింతలకు పది రకాల సరుకులను ఉచితంగా అందజేస్తోందన్నారు.

పాకాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు.

ముస్లింల వివాహ సర్టిఫికెట్ల జారీ అధికారం ఇవ్వండి



మాట్లాడుతున్న సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరి

తిరుపతి కల్చరల్: ముస్లింల వివాహ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే అధికారాన్ని తమకు ఇవ్వాలని ప్రభుత్వ ఖాజీలు విజ్ఞప్తి చేశారు. ఈఎస్ఐ ఆసుపత్రి వద్దనున్న షాదీఖానాలో బుధవారం రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింల వివాహ ధ్రువీకరణ పత్రాల జారీపై తలెత్తున్న సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖాజీల అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఖాజీల ద్వారా ముస్లింలకు వివాహ ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నట్టు తెలిపారు. అప్పుడు ఎలాంటి సమస్య ఉత్పన్నం కాలేదన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రత్యేక చట్టం ప్రకారం సచివాలయాలు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాల్సి వస్తోందన్నారు. కొన్ని సమస్యలు వస్తున్నట్టు తెలిపారు.

టీటీడీ ఈవోను కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యుడు

తిరుపతి కల్చరల్: ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ బుధవారం టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డిని కలిశారు. రిజర్వేషన్ల ప్రకారం గిరిజన విద్యార్థులకు టీటీడీ విద్యా సంస్థల్లో ప్రవేశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌వోఆర్ ప్రకారం గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు ఆర్‌వోఆర్ నిర్వహించేందుకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

బీసీ యూత్ అసోసియేషన్ కార్యదర్శిగా శివకుమార్

తిరుపతి కల్చరల్: ఏపీ బీసీ యూత్ అసోసియేషన్ కార్యదర్శిగా రేణిగుంటకు చెందిన పి.శివకుమార్‌ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.క్రిష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. తనకు పదవి ఇచ్చినందుకు ఆర్.క్రిష్ణయ్యకు శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

పోస్టు కార్డుల ఉద్యమం

పాకాల : సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు కోరారు. వారు బుధవారం పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. వారు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్ ఇవ్వాలని, డీఆర్, పీఆర్సీ బకాయిలు ఒకేసారి చెల్లించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం పాకాల యూనిట్ అధ్యక్షుడు పీఎల్.మునస్వామి, కార్యదర్శి కుప్పుస్వామినాయుడు, కోశాధికారి కె.రామమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాంనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల సమ్మె నోటీస్

తిరుపతి తుడా: రాష్ట్రంలో కొత్తగా మంజూరైన మెడికల్ కళాశాలలోని సీట్ల భర్తీ విషయంలో ప్రభుత్వం తీసుకున్న విధానాలను వ్యతిరేకిస్తూ జూనియర్ డాక్టర్లు రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారు. బుధవారం ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. మెడికల్ సీట్ల భర్తీలో ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్ఆర్ఐ కోటా, సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోటాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలి

తిరుపతి కల్చరల్: వెబ్ కౌన్సిలింగ్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వెంటనే డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని జై భీమ్ ఆర్మీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్టు పవన్ డిమాండ్ చేశారు. ఆయన బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ రెండు నెలల క్రితం వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించినా ప్రవేశాల కల్పించకపోవడం దారుణమన్నారు.

ప్రమాదం కాదు.. బాలుడికి అనారోగ్యం

– సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం

తిరుపతి క్రైం : కాలినడక మార్గంలో బాలుడిని టీటీడీకి చెందిన కారు ఢీకొన్నట్లు సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని టీటీడీ పీఆర్వో విభాగం బుధవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. అలిపిరి నడక మార్గంలోని అక్కగార్ల గుడి సమీపంలో యాదయ్య కుమారుడు శివ(18 నెలలు)కు మూర్ఛ వ్యాధి వచ్చింది. వెంటనే అక్కడ ఓ పురోహితుడి సహాయంతో బాలుడిని 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. ఇదే క్రమంలో ఘాట్ రోడ్డులో కొంత సమయం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో బాలుడిని టీటీడీకి చెందిన కారు ఢీకొన్నట్లు ప్రచారం చేశారు. ఇది అవాస్తమని శివ తండ్రి యాదయ్య తెలిపారు. టీటీడీ డాక్టర్లు బాలుడికి ప్రథమ చికిత్స అందించారు.